

## పాత్రికేయులు వార్తల విశ్వసనీయతపై దృష్టి కేంద్రీకరించాలి

4వ పేజీలో..

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 31, మే 2025

పేజీలు: 04

# జనగామ డీసీసీ పీఠం ఝాన్సీరెడ్డి వైపే..

# అధిష్ఠానం మొగ్గు!

- అధిష్టానం ఝాన్సీరెడ్డికే ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం
- అనునిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటుందని పేరు
- సమర్ధవంతురలైనా ఝాన్సీరెడ్డికే..
- జనగామ జిల్లా పార్టీ అధ్యక్ష పగ్గాలు!
- నియోజకవర్గాల్లో
- గెలిపించిన నేతకే పట్టం కట్టే అవకాశం
- ఓటమి ఎరుగని నేతను ఓడించిన చరిత్ర ఝాన్సీరెడ్డిది

## ఢిల్లీ పెద్దలకు సీఎం రేవంత్‌రెడ్డే ఝాన్సీరెడ్డి పేరు సూచించినట్టు సమాచారం







జనగామ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 30:

జిల్లా అధ్యక్షపదవి ఇస్తున్నామంటే సీనియర్లను, జూనియర్లను కలుపుకపోయే స్వభావం ఉండాలి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించే గుణం ఉండాలి, అనునిత్యం ప్రజలతో మమేకమై ఉండాలి, రానున్న స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు, మండల ప్రజాపరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే సత్తా ఉన్న నేత కావాలని యోచిస్తున్నట్లు తెలిస్తుంది. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా అధ్యక్ష పీటం కీలకంగా మారింది. ఈ జిల్లాకు ఎవరిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ అధిస్థానం పరిశీలిస్తే ప్రధానంగా అందరిని

మిగతా 2లో..










# జనగామ డీసీసీ పీఠం ఝాన్సీరెడ్డి వైపే..

# అధిష్ఠానం మొగ్గు!









(మొదటిపేజీ తరువాయి..)

కలుపుకోయే వ్యక్తి, దమ్ము ధైర్యం ఉన్న నేత ఎవరంటే హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అని జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు, పీసీసీ పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తుంది. పాలకుర్తి నియోజకవర్గంలో ఝాన్సీరెడ్డి పనితీరు, ఓటమి ఎరుగని సీనియర్ నేత, మాజీ మంత్రిని ఓడించిన చరిత్ర ఝాన్సీరెడ్డికి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పలు సందర్భాల్లో గుర్తు చేస్తూ, పొగిడిన విషయం గమనర్హం. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి కూడా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఝాన్సీరెడ్డికి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. సీనియర్‌నేత ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విషయానికి వస్తే జనగామ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడు. జిల్లాలోని నియోజకవర్గాల్లో, మండలాలలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండడంలేదని పార్టీలోని కొందరు వాపోతున్నారు. పార్టీబలోపేతానికి కృషిచేయడంలో వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తుంది. కొమ్మూరికి జిల్లాలో అంతగా ప్రభావం లేనట్లు వినికిడి. పార్టీ క్యాడర్ వెన్నంటి ఉంటూ ఎప్పటి కప్పుడు వారితో మీటింగ్‌లు, ఇతర కార్యక్రమాలలో వారిని కలుసుకోవడంలో విఫలం అవుతున్నట్లు తెలుస్తుంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాల్కెన ఇందిర కూడ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. ఓడిపోయిన అనంతరం పార్టీ క్యాడర్‌లో ఎక్కువగా టచ్‌లో ఉండటం లేదని, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ కండువ కప్పున్న కడియం శ్రీహరితో సక్యత లేనట్లు తెలుస్తుంది. ఇంటిని చక్కబెట్టుకొనుటలో కొంత వైపల్యం కనిపిస్తుందని, సీనియర్ జూనియర్లను కలుపుకపోయే స్వభావం ఆమెలో లోపించినట్లు కొందరు వాపోతున్నారు. చేర్యాల, పాలకుర్తి నియోజకవర్గాల పార్టీ క్యాడర్‌తో ఆమెకు పెద్దగా సంబంధాలు లేనట్లు కూడ తెలుస్తుంది. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఇందిరా ఈ ముగ్గురి నేతల పనితీరు నాయకత్వ లక్షణాలను పరిశీలించే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, పీసీసీ కమిటీ, సీంఎ రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా అధ్యక్ష పదవికి హనుమాండ్ల ఝాన్సీరెడ్డినే సమర్ధురాలనే నిర్ణయానికి వచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇక అధికారికంగ ప్రకటించడమే ఆలస్యమనే సంకేతాలు వినిపిస్తున్నాయి. జనగామా జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాలకుర్తి నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు ఝాన్సీరెడ్డి జిల్లా అధ్యక్షురాలు కావాలని కోరుకుంటున్నారు.








# భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి

**-గంగను దివి నుంచి భూమికి దింపిన మహాతపస్వి భగీరథుడు**


**-మర్రికుంటలో భగీరథ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గంగను దివి నుంచి భూమికి దింపిన మహా తపస్వి భగీరథుడని భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయపరమైన అవకాశాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు.

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తు చేశార.

సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 2 వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ వేడుకలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను సూచించారు. వేదిక, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖ చేయాలని సూచించారు.

వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా పెంచిన మద్దతు దర

**- కేంద్రంలోని మోడీ ప్రభుత్వ సంచలన నిర్ణయంతో రైతులకు లబ్ది**

**- బీజేపీ మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మే 30



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రైతులకు అత్యధిక లబ్ధి చేకూరుతుందని బీజేపీ మండల అధ్యక్షురాలు కేతావత్ జ్యోతి తెలిపారు సంక్షేమ అభివృద్ధి కోరుతూ క్రమానుగతంగా ప్రతి సంవత్సరం మద్దతు ధరను పెంచుతూ రైతులకు అండగా నిలబడం అందరికి గర్వకారణం అదేవిధంగా 2025- 2026 సంవత్సరం కూడా ఖరీఫ్,రబ్బీ పంటలకు మద్దతు ధర పెంచుతు 2,70,000 లక్షల కోట్లు కేటాయిస్తూ అదేవిధంగా క్రాఫ్ లోన్ పై వడ్డీ రాయితీ ప్రకటించడం చాలా సంతోషం ఈ సందర్భంగా అచ్చంపేట మండల కేంద్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు రైతులు కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి, అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ కుమార్ ,శంకర్ నాయక్ ,తిరుపతయ్య, సీతారాం నాయక్ , భరత్ నాయక్ ,కొంగర రమేష్ , కార్యకర్తలు తది తరులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరంగా ఆపరేషన్లు జరపాలి

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మే 30

అచ్చంపేట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రదీప్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేరుకే 100 పడకల ఆసుపత్రి ఈ ఆస్పత్రిలో కేవలం 6 మంది డాక్టర్లతో నిత్యం వందలాదిమందిగా వచ్చే నియోజకవర్గంలో ఉన్న హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలకు సంబంధించినటువంటి పేద ప్రజలకునామమాత్రం వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. గతంలో వారం లో మూడు రోజులు గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్లు జరిగేవి అలాంటిది డాక్టర్ల కొరతతో వారంలో ఒకరోజు మాత్రమే ఆపరేషన్లు చేస్తూ మిగతా రోజులలో వచ్చే పేషంట్లను జిల్లా ఆసుపత్రికి రిఫరల్ చేయడంతో నియోజకవర్గంలో ఉన్నటువంటి పేద ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుమంటూ అర్ధరాత్రి జిల్లా



ఆసుపత్రికి పరిగెడుతున్నప్పటికీ పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు.

వెంటనే స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు ఈ ప్రాంతవాసి తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు అవసరమైనటువంటి వైద్యాన్ని అందించేందుకు అవసరమైనటువంటి డాక్టర్ల నియామకాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రేనయ్య మండికారి బాలాజీ రామచంద్రయ్య రంగినేని రవీందర్ జగదీష్ గౌడ్అంతటి వెంకటేష్ భయ్యా రాజు గోలి రైనయ్య బిజెపి నాయకులు శివచంద్ర చందూలాల్ రాజు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరిని ఒప్పించే విస్తరణ పనులు చేస్తాం

**-రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం**
**-స్థానిక శాసన సభ్యులు మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా చేపడతామన్నారు. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు.వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు. రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలైన్మెంట్ ఉంటుందన్నారు. వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరఫున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్
జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.అచ్చంపేట పట్టణంలో జూన్ 2 వ తేదీన బి.కె ప్యాలెస్ ఫంక్షన్ హాల్ మధ్యాహ్నం 3:00లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారులకు ప్రొసీడింగ్ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుంది.అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ,అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది.

# పాత్రికేయులు వార్తల విశ్వాసనీయతపై దృష్టి కేంద్రీకరించాలి

**- నైతిక ప్రమాణాలు పాటించకపోతే ప్రజల్లో గౌరవం తగ్గుతుంది**
**- జర్నలిస్టుల 2వ రోజు శిక్షణ తరగతుల్లో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్**



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మే 30
పాత్రికేయులు నైతిక ప్రమాణాలు పాటించట్లేదనే విమర్శలు బాగా పెరిగాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులోని అటవీ శాఖ వనమా లిక ఆవరణంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో మనపై గౌరవం పెరుగుతుందన్నారు. ప్రతి రిపోర్టరు వార్తల విశ్వాసనీయతపై దృష్టి కేంద్రీకరించాలని, కనీస ధర్మం తప్పక పాటించాలన్నారు. మీడియా అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ శిక్షణలో జర్నలిస్టులు నూటికి 90 శాతం మంది ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారు ఉండడం సంతోషకరమన్నారు. త్వరలోనే పాత్రికేయులకు మీడియా అకాడమీ ద్వారా హైదరాబాద్లో వారం రోజుల పాటు కంప్యూటర్ శిక్షణ ఇప్పించనున్నట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరోవైపు జర్నలిస్టుల సంక్షేమం కోసం 1952లో మీడియా చట్టం వచ్చిందని, హక్కుల కోసం ప్రెండ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1995లో తీసుకొచ్చిందని, ఐదు రకాల వేతన చట్టాలు ఉన్నా అమలు లో జాప్యం జరుగుతుందని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ సిఫారసు చేసిన కేంద్రం గత మూడేళ్లు కాలయాపన చేస్తుందన్నారు. పాత కార్మిక చట్టాలకు కాలం చెల్లిందని, కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేస్తే అందులో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ కూడా ఉందని గుర్తు చేశారు.

**క్రైమ్ వార్తలపై సమయపాలన అవసరం: ఉడుముల సుధాకర్ రెడ్డి**

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు క్రైమ్ వార్త లపట్ల సమయపాలన పాటిస్తే చాలా ఆసక్తికరమైన విషయాలు, వాస్తవాలను ప్రజల ముందు ఉంచే అవకాశం ఉంటుందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి అన్నారు. జర్నలి స్టుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూక్రైమ్కు సంబంధించి డిఎన్ఏ, ఫింగర్ ప్రింట్ పరీక్ష, పోస్టుమార్టం పరీక్ష అరెస్టు, కస్టడీ అనే విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే పోలీస్ కస్టడీ, జ్యుడిషియల్ కస్టడీ మధ్య తేడాలు తెలుసుకోవాలని ఓ వార్త ఇచ్చి నవ్వుల పాలు కావొద్దని ఆయన సూచించారు.

## పాఠశాలల నిర్మాణాలపై కలెక్టర్ తో ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, అధికారులు

**-నిర్మాణాలు,నమూనాలపై,టెండర్లపై సుదీర్ఘ సమీక్ష.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యనభ్యసించిన వనపర్తి పట్టణంలోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల ఉన్నతీకరణ తో పాటు ఇంటిగ్రేటెడ్ హబ్బు నిర్మాణాలకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు పాఠశాలల నిర్మాణం, నిర్మాణ నమూనాలపై సమీక్షించారు, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ తో పాటు పాఠశాల నిర్మాణాలకు సంబంధించిన టెండర్లకు త్వరలోనే కాల్ ఫర్ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. %జు జు% రాంచంద్రన్, %ఎవ% వెంకట్ రెడ్డి, ఆర్పి కన్సల్టెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.